
# అలక పాన్పు

**అగస్త్యప్రగడ హేమంత**

**A** అడల్ట్స్ ఓన్లీ కథ!

మ్యూమ్యుఘుర గా మోగిన వాల్‌క్లాక్ మ్యూజిక్‌తో ఆలోచ నల్లోంచి బయ పడింది కాంచన. అప్రయత్నంగా గడి యారం వైపు చ సింది. మూడు చూపిస్తోందది.

'టైమయిపోతోంది గంటన్నర కంటే ఎక్కువ లేదు. - ఆలోపలే అను కున్నది చేసేయాలి' నిశ్చయించు కుంది. ఆ ఆలోచన వచ్చింది ఆలస్యం, దిగ్గున సోఫా లోంచి లేచి బాస్కెట్, డబ్బులు తీసుకుని



మార్కెట్‌కి బయల్దే రింది. అక్కడ తనకి ఏమేం కావాలో అన్నీ ఒక్కటి కూడా మర్చిపోకుండా కొనుక్కొచ్చింది. వాటి ని పథకం ప్రకారం ఒక్కొక్కటిగా బెడ్‌రూంలో అమర్చేసింది.

ఆమె ఏర్పాట్లన్నీ పూర్తయ్యేసరికి ఐదయింది. మరోసారి బెడ్‌రూమంతా కలయజూసి... తృప్తిగా నిట్టూర్చి తలుపు దగ్గరగా వేసి బయటికి వచ్చే సింది.

ఆ క్షణంలో ఆమెకి కిశోర్ గుర్తొచ్చాడు. 'ఈ

మె తో అయ్యగారి పని ఔట్' గర్వంగా అను కుంటూ బాత్రూం వైపు నడిచింది స్నానం చెయ్యడానికి.

★ ★ ★

బెడ్‌రూం తలుపు తీసి ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి ఆశ్చర్యపోయాడు కిశోర్.

గది మధ్యగా మంచం. దాని మీద తెల్లని మల్లెలూ, గులాబీలు కలబోసి ఉన్నాయి. గదంతా అగరొత్తు పరిమళం అలుముకుంది. ఆ పక్కనే ఉన్న టేబిల్ మీద పాలూ, పళ్ళూ! ఆ ఏర్పాట్లు చూసి ఆనందంతో

ప్ర కరించిపోయాడతను.

కాపురానికొచ్చిన మూడో రోజే 'బెడ్‌రూం' విష యంలో అంతటి ప్రతిభ చూపిన భార్యని మనసు లో అభినందించాడు. అసలే కుర్రతనం దానికితోడు ఇం కికొచ్చింది లగాయతూ షూ విప్పుతూ, షర్ట్ బటన్స్ తీస్తూ, కాఫీ అందిస్తూ, స్నానానికి సోపూ

టవలూ ఇస్తూ ఆ వంకతో అంటీ అంటనట్టుగా కాంచన చేసిన అందమైన అల్లరి అతనికి అప్పటికే కిర్రెక్కించింది. అటుపైన రా రమ్మని ఆహ్వానిస్తున్న మల్లెల మంచం అతన్ని మరింత వెర్రివాణ్ణి చేసింది. ఇక క్షణం కూడా ఆలస్యం చెయ్యకూడదనిపించింది.

తల తిప్పి కిచెన్ వైపు చూశాడు. వంటింట్లో పని ఇంకా పూర్తి కాలేదు అన్నట్టుగా ఆ రూంలోని లైటు వెలుగుతూనే ఉంది.

అసహనంగా అనిపించింది.

''కాంచనా!'' పిల్చాడు. కాదు. కంగారెక్కువై పోయి అరిచేశాడు.

ఆ కేకతో హడలిపోయిన ఆమె పరుగెత్తుకుంటూ వచ్చేసింది. దగ్గరగా వచ్చిన భార్యని అమాంతం చేతు లమీదికి ఎత్తుకుని బెడ్‌రూంలోకి దూసుకుపో యాడు.

కాంచన మొదట కాస్త కంగారుపడ్డా ఆ తర్వాత భర్త పరిస్థితి అర్థం కావడంతో చిన్నగా నవ్వుకుంది.

''అబ్బ! ఏవిటీ దూకుడు? మీ చిన్నప్పటి అల వాట్లు నా దగ్గర చూపించకండి'' విసుగు నటించింది.

అతను వినిపించుకోలేదు. ఆత్రంగా ఆమె మీదికి వంగాడు. హడావిడిగా అతన్ని అడ్డుకుంది.

''మీకే చెప్పేది'' కసురుకుంది.

''అబ్బా... ఇది చిన్నప్పట్నుంచీ ఉన్న అలవాటు కాదు..'చిన్నది' వచ్చిన క్షణంనుంచీ వచ్చిన అల వాటు'' అంత హడావిడిలోనూ అందమైన సంజా యిషీ ఇచ్చాడు. అదామెకి సంతృప్తి కలిగించలేదు.

''అన్నీ అబద్ధాలే'' నిష్టూరంగా అంది.

''ఈ సమయంలో ఎన్ని అబద్ధాలు చెప్పినా తప్పు లేదు'' భార్య పెదవుల్ని అందుకోవడానికి ప్రయ త్నిస్తూ అన్నాడు.

ఆమెకి ఇంకా కోపం ్చింది. చటుక్కున అతన్ని తోసేసి గబుక్కున అ తిరిగి బోర్లా పడుకుంది. ''వెయ్యి అబద్ధాలా ఓ పెళ్ళి చెయ్యమన్నారు కానీ అబద్ధాలతో జీ ాన్ని నెట్టమనలేదు. అందునా శృంగారంలో అబ లు అస్సలు బావుండవు'' విసురుగా అంది.

ఆ మాటలకి చిన్నగా ్వాడతను. ''నేను అన్నీ నిజాలే చెప్పాను'' నగ్న గా కనిపిస్తున్న ఆమె నడుము మడతల్ని వేళ్లతో స రిస్తూ అన్నాడు.

ఆ స్పర్శకి ఆమె ఒళ్ళు 'జ ్వ' మంది. ఆ వేడికి వెన్నెలా కరగబోయి అంత ్లోనే నిభాయించుకుంది. ''నేన్నమ్మను'' ఠక్కు న అంది.

''నిజం చెబుతున్నాను కాంచనా! నిన్ను ముందు నుంచి చూస్తే చాలా ందంగా ఉంటావు. వెనక నుంచి చూస్తే అద్భుత గా ఉంటావు. అదే అలకలతో అయితే.. అహా వెర్రెక్కించేస్తావు. నిన్ను అన్ని విధాలుగా చూస ంటే నాకు మూడొస్తుంది. ఏదేమైనా అలకలో ువ్వు జగదేకసుందరివే!'' అన్నాడు. అలా అంట ానే ఆమె నడుంవంపులో చెయ్యేసి గట్టిగా వత్తాడ .

పూర్తిగా వివశురాలయిం ామె. అయినా నిగ్రహించుకుంది. తనని ప్రసన్న ం చేసుకోవడానికి ముఖస్తుతి మొదలెట్టిన అతన్ని కోపంగా చూడాలనుకుంటూ గిరుక్కున వెనకి తిరిగింది. అంతవరకూ సవ్యంగానే అయింది. కానీ వెల్లకిలా పడడంలో ఆమె పైట స్థానభ్రంశ చెందింది. పల్చని, పచ్చని ఆమె పొట్ట అతని కళ్ళ జిగేల్మనిపించింది. చటుక్కున కింద వంగి తన మొహాన్ని ఆమె ట్టకేసి రుద్దాడు. ఆ చర్యతో ఆమె మనసు పూర్తిగా వశం తప్పిపోయింది మనోనిగ్రహం ఉన్నంతసేపూ ఏదీ జ గదు. ఆ మనసే అదుపు తప్పితే ఇక అసలు పని క్షణాల్లో ముగిసి తుంది. ప్రస్తుతం జరిగిందీ అదే!

''మొత్తానికి మీరే గెల్చారు!'' అలసటతో వాలిపోతున్న కనురెప్పల్ని బలవంతాన పైకెత్తి మెరుస్తున్న కళ్ళతో అతన్నే చూస్తూ ప్రశంసగా అంది.

అతని ఛాతీ ంతో ఉ ంది. ముకున్నా మంటే అన్నా

మ ం మెలేస్తూ.

సిగ్గుగా నవ్విందామె ''ఓ మాట చెప్పనా!'' అ ని జుట్టుని వేళ్ళతో సవరిస్తూ అంది.

''చెప్పు!''

''మీరు... మంచం విషయంలో మరీ మొరటు గా వ్యవహరిస్తున్నారు. అది కాస్త తగ్గించుకోవా '' కాస్త మెత్తగానూ ఒకింత మత్తుగానూ చెబుతుంటే అతనికి మళ్ళీ మూడ్ వచ్చేసింది.

''అసలు మగాడంటేనే మొరటుగా వ్యవహరించేవాడని అర్థం. అందునా మొగుడంటే... సున్నితమంటూ మోటుగానూ, ఒద్దన్నదే మరింత ఎక్కువగానూ చేసేవాడని అర్థం'' చెబుతూనే మళ్ళీ ఆమెతో కలబడి పోయాడతను.

తను అన్న ఆ కాస్త మాటతో భర్తకి ఎంత వీరావేశం వచ్చిందీ గమనించి మనసులోనే గర్వంగా నవ్వుకుంది కాంచన. ఆ వెంటనే ''ఏవండీ!'' అంటూ గారంగా పిల్చింది, అతని ప్రయత్నాలకి సహకరిస్తూనే.

''ఊఁ..'' అన్యమనస్కంగా పలికాడతను.

''పండగొస్తోంది కదా! చీర కొనుక్కోవాలనుకుంటున్నాను'' మెల్లగా చెప్పింది. అలా అడుగుతున్నప్పుడు ఆమెకి లోలోపల భయంగానే ఉంది అతనేమంటాడోనని. కానీ ఆమె ఊహించినట్టుగా అతను మండిపడలేదు సరికదా..''సరే'' అనేశాడు.

నిజానికి ఆ క్షణంలో, అతనికి తనూ తన కోరిక, దానికి సంబంధించిన ఆతృత తప్ప, ఆమె ఏం మాట్లాడినా వినే మూడ్ లేదు. అలాంటి సమయంలో ఆమె మాటలకి విసుక్కున్నా, కాదని అన్నా మొత్తం రంగం చెడి, రసవత్తరఘట్టం కాస్తా రసాభాస పాలవుతుందన్న ఉద్దేశంతో



అలా అనేశాడు. ఆ విధంగా ఒకరితో ఒకరు పడిపోయి ఆ రాత్రి గడిపేశారు.

తెల్లారింది. ఆఫీస్‌కి టైం కావడంతో హడావిడిగా బయల్దేరాడు కిశోర్. అతని వాలకం చూస్తుంటే ఆమెకి అనుమానం వచ్చింది.

''ఏమిటీ? రాత్రి చెప్పినవన్నీ మర్చిపోయారా?'' అనుమానాన్ని లోలోపలే అణచుకుంటూ గోముగా అడిగింది.

''రాత్రా! ఏం చెప్పాను?'' అయోమయంగా ప్రశ్నించాడు కిశోర్.

''అదే చీర కొనుక్కోమని పర్మిషనిచ్చారుగా. దాంతోపాటు డబ్బులు కూడా ఇవ్వాలిగా'' ఉబికి వస్తున్న కోపాన్ని అదిమిపెట్టి తెచ్చిపెట్టుకున్న మృదుత్వంతో అడిగింది.

అప్పుడు గుర్తొచ్చిందతనికి అసలు విషయం. వెంటనే వాలెట్ తీసి అందులోంచి మూడు వందలు తీసి ఆమెకి అందించాడు.

''ఇవి చాలవు'' నోట్లు లెక్కపెట్టాక ఠక్కున అంది. ''చీర ఖరీదు ఏడు వందలు'' చెప్పింది.

గుండె ఝల్లుమందతనికి. ఆ వెంటనే... మొదటి రాత్రి తను చెప్పిన మాటలన్నీ మర్చిపోయి మరీ గొంతెమ్మ కోరికలు కోరుతున్న భార్య మీద పీకల్దాకా కోపం వచ్చింది. ''మతి ఉండే మాట్లాడుతున్నావా?'' భార్యమీద రుసరుసలాడాడు.

## వాహ్! ముంతాజ్!

*గంగ అనే పేరుతో 'అమ్మో ఒకటో తారీఖు' చిత్రంలో నటించిన అమ్మాయి ఆ తర్వాత ముంతాజ్‌గా పేరు మార్చుకున్నాక కలిసొచ్చిందనే చెప్పాలి. అయితే నాయికగానే కాకుండా నర్తకిగా, స్పెషల్ క్యారెక్టర్స్‌లోనూ తమిళ చిత్రాల్లో తనదైన గుర్తింపు తెచ్చుకున్న ముంతాజ్- తెలుగులో ఆమధ్య 'ఖుషీ' సినిమాలోనూ, ఇటీవల 'జెమిని' చిత్రంలోనూ పాటల్లో చేసిన డాన్సులు జనాల్ని హుషారెక్కించాయి. 'ఏ భాషయినా నో ప్రాబ్లెమ్. ఆర్టిస్టుగా నాకంటూ గుర్తింపు వచ్చింది. అది చాలు' అంటుంది ముంతాజ్.*

''అయితే ఇప్పుడేమంటారు?'' కోపంగా అడిగింది.

''అంత ఖరీదైన చీర ఇప్పుడు కొనడం కుదరదు'' చెప్పేసి విసవిసా అక్కడ్నుంచీ వెళ్ళిపోయాడు.

కుప్పకూలిపోయింది కాంచన. రాత్రి భర్త దగ్గర తను చూపిన టాలెంట్‌కి, తను అనుకున్నది ఖచ్చితంగా అయితీరుతుందని ఆశపడింది. కానీ తెల్లారేసరికి ఆశలన్నీ అడియాసలయ్యేసరికి చెప్పలేనంత కోపం వచ్చిందామెకి.

నిజానికి కిశోర్‌కి వచ్చే జీతం ఐదు వేలు. ఇం

ఖర్చులు పోను భార్యకో చీర కొనిపెట్టడం అతనికి అంత కష్టం కాదు. కానీ కిశోర్‌కి వెనక ఆస్తిపాస్తు లేవీ లేవు. రెక్కల కష్టమే ఆధారం. అటుపైన చెల్లెలి పెళ్ళికోసం చేసిన అప్పు తొందరగా తీర్చేయ్యాలన్న బాధ్యత, అతనికి జాగ్రత్త నేర్పాయి. ఈ విషయా లన్నీ తొలిరాత్రే భార్యకి చెప్పి, ఒక్క సంవత్సరం పాటు తనకి సహకరించి సర్దుకుపొమ్మని, అటు తర్వాత ఆమె కోరికలన్నీ తప్పకుండా తీరుస్తానని మాట ఇచ్చాడు కూడా!

తొలిరేయి అనవసరమైన టాపిక్స్ ప్రస్తావించి తన మూడ్‌ని పాడు చేసి. తనని కంగారు పెడు తున్న భర్తమీద ఆమెకి కోపం వచ్చింది. పుట్టింట్లో తీరని కోరికల్తో అసంతృప్తి జీవితం గడిపి వచ్చిన ఆమెకి భర్త కూడా అదే రూట్‌లో మాట్లాడుతుం డడం విసుగుని తెప్పించింది. భయం వేసింది. అంతలోనే... మొదటిరాత్రి ఏవేవో ఆదర్శాలూ, బాధ్యతలూ వల్లించేసి భార్యని కంగారుపెట్టేసి, ఆనక కోరికల్తో కృంగి, శృంగారానికి లొంగి భార్యకి దాసోహమన్న మగాళ్ళంతా కళ్ళముందు కదిలారు. వాళ్ళు తమ ఆదర్శాలకి ఏ విధంగా తిలో దకాలిచ్చిందీ గుర్తొచ్చింది. అక్కడితో ఆమె ఆలోచ నలు మారిపోయాయి.

ఆ తర్వాత... శోభనం జరిగిన వారం లోపే అర్థ మైంది కాంచనకి. భర్త ఏ విషయంలోనైనా టెంప్ట్ అయ్యాడంటే ఇక దాన్నతను వదలలేడని. ఆ వీక్న స్‌ని ఆసరాగా చేసుకుని భర్త కీలుబొమ్మలా ఆడిం చగలదన్న ధీమాతోనే ఇన్నాళ్ళూ ఉంది. గవర్న మెంట్ ఉద్యోగికి భార్య అయిన తన అక్కతో అతి తక్కువ కాలంలో ఆమెకంటే ఎక్కువ చీరలూ, నగలూ కొనుక్కుంటానని ఛాలెంజ్ చేసింది కూడా ఆ ధైర్యంతోనే. కానీ తను అన్నవీ, అనుకున్నవీ అన్నీ తలక్రిందులయ్యేసరికి ఆమెకి గాభరా పట్టు కుంది. ఎలా అయినా గెలవాలన్న పంతం పుట్టింది. ఆ క్షణం నుంచీ భర్తని పడగొట్టి చీర కొనిపించుకొనే పథకం గురించి తీవ్రంగా ఆలోచించడం ప్రారంభిం చింది. సాయంత్రం అయ్యేసరికి ఆమె ఆలోచనలు ఓ కొలిక్కి వచ్చాయి. ఆ క్షణం నుంచే వాటిని ఆచ రణలో పెట్టింది.

సాయంత్రం ఐదున్నర అయ్యేసరికల్లా రెక్కలు కట్టుకుని ఇంట్లో వాలిపోయిన కిశోర్, భార్య అవతారం ప్రవర్తన చూసి ఆశ్చర్యపోయాడు. రోజూ ఉండే తెల్ల చీర లేదు. మల్లెపూలు లేవు. పూలపాన్పు లేదు..అలకపాన్పు తప్ప. క్షణానికోసారి ఖస్సుబుస్సులూ, చిర్రుబుర్రులూ.. ఏడింటికి అవాల్సిన వంట పదింటికి పూర్తయింది. ఆ వంటలో సైతం ఉప్పూ, పులుపూ, కారం ఏవీ లేవు. ఆ విధంగా అటు కంచం విషయంలోనూ ఇటు మంచం విషయంలోనూ కిశోర్‌కి పస్తులే దక్కాయి. ఇదంతా చీర ఎఫెక్టేనని అతనికి తెలుసు. అందుకే ఇక గొడవ పెంచుకోవడం ఇష్టంలేక మర్నాడే భార్య అడిగిన డబ్బు తెచ్చి ఆమె చేతిలో పెట్టాడు.

ఆ విజయంతో కాంచనకి గర్వం పెరిగింది. సెక్స్ కోసమే భర్త తన పాదాక్రాంతుడయ్యాడన్న నమ్మకం కలిగింది. అది లగాయతూ తనకి ఏ చిన్న కోరిక పుట్టినా అది తీర్చుకోవడానికి పూలపాన్పు పరవడం, అది అనుకున్న సమయానికి అనుకు న్నట్టు తీరకపోతే అలకపాన్పు ఎక్కడం అలవాటుగా మారింది.

ఆ అలవాటుతోనే నెలక్రితం పుట్టింట్లో అక్కతో ఛాలెంజ్ చేసి వచ్చింది త్వరలోనే తను రెండు తులాలు పెట్టి నెక్లెస్ చేయించుకుంటానని.

అప్పట్నుంచీ మళ్ళీ నెక్లెస్ కోసం ప్రయత్నాలు ప్రారంభించింది కాంచన.

★ ★ ★

హాల్లోకి అడుగుపెడుతూనే గుప్పున ఎగిరొచ్చి ముక్కుపుటాల్ని తాకిన జాజిపూల వాసనకి ఉక్కిరి బిక్కిరయాడు కిశోర్. అప్రయత్నంగా బెడ్‌రూం వైపు చూశాడు.

ఎదురుగా...

జాజి పూలపాన్పు కనిపించింది.

గాఢంగా నిట్టూర్చాడు. తలతిప్పి చూసేసరికి కాంచన కాఫీతో కనిపించింది. కాఫీ తాగి స్నానం చేసి వచ్చేసరికి షడ్రుచులతో వేడి వేడి భోజనం రెడీ అయిపోయింది. ఆ ఏర్పాట్లన్నీ ఎందుకో అతనికి అర్థమయ్యాయి.

భోజనం సయించలేదు. అర్ధాకలితోనే లేచి చెయ్యి కడుక్కుని బెడ్‌రూంలోకి వెళ్ళిపోయాడు.

కావాలనే ఓ పావుగంట తాత్సారం చేసి అప్పుడు బెడ్‌రూంలోకి అడుగుపెట్టింది కాంచన. ఆమె వెళ్ళే సరికి దీర్ఘంగా ఆలోచిస్తూ కనిపించాడతను. ఆశ్చ ర్యంగా అనిపించిందామెకి.

ఏమిటాలోచిస్తున్నారు? అతని పక్కనే చేరి గోముగా అడిగింది.

ఈ పూలపాన్పు ఏర్పాటు ఎందుకోసం అయ్యుంటుందాని? సూటిగా ఆమెనే చూస్తూ అన్నాడతను.

అదిరిపడింది కాంచన. ఇది... ఇదంతా మీ ఆనందం కోసం ఉలికిపాటుని కప్పిపుచ్చుకుంటూ అంది.

కాదు... నీ ఆనందం కోసం! ఠక్కున అన్నాడతను.


బిత్తరపోయింది కాంచన. ఎన్నడూ లేనిది భర్త ఆ రోజు ఎందుకలా ప్రవర్తిస్తున్నాడో అర్థం కాలేదు.

ఇవాళ మీ ప్రవర్తన కొత్తగా ఉంది అంది ఆశ్చర్య పోతూనే.

నిజమే! అసలిది ఈరోజు కాదు. మొట్టమొద టిసారి నువ్వు నీ చీరకోసం పూలపాన్పు పరిచావు. ఆనాడే ప్రదర్శించి ఉండాల్సింది. కానీ అలా చెయ్య లేకపోయాను. చెప్పు. ఏం కోరి నువ్వీ పూలపక్క వేశావో ముందు ఆ కారణం చెప్పు! ఆవేశంగా అడిగాడు.

కాంచనకి నోట మాట రాలేదు. భయం భయంగా చూసిందతనివైపు.

నువ్వు చెప్పలేవు. నేనే చెప్తాను. నా చెయ్యి పట్టుకుని నాతో నడిచి వచ్చిన నీ కలల్నీ కోరికల్నీ నెరవేర్చడం భర్తగా నా బాధ్యత అన్న అభిప్రాయం కలవాడిని కనుక నువ్వేదడిగినా నన్ను నమ్ముకుని వచ్చిన నిన్ను నిరాశ పరచడం ఇష్టంలేక అవన్నీ తీరు స్తున్నాను. అంతేకానీ నువ్వందించే శృంగారానికి లొంగిపోయి కాదు. కానీ నువ్వు నా మంచితనాన్ని బలహీనతగానూ అవగాహనని అసమర్థతగానూ అపార్థం చేసుకున్నావు. భార్య అంటే భర్త సాధక బాధకాల్ని అర్థం చేసుకోవాలి. కష్టసుఖాల్లో అతనికి చేదోడువాదోడుగా ఉండాలి. నిస్వార్థంగా ఆనందా న్నందించాలి. అంతే తప్ప కేవలం తన కోరికల్ని తీర్చుకోవడం కోసమే భర్తకి శృంగారాన్ని ఎరవే దిగా ఉండకూడదు. అలా చేస్తే డబ్బుకోసం వ్యాపారం చేసే వెలయాలికీ కోరిక తీర్చుకోవడం కోసం పూలపాన్పు వేసే ఇల్లాలికీ తేడా ఉండదు ఆవేశంగా, ఆవేదనగా..తను చెప్పాల్సిందంతా చెప్పేసి అటు తిరిగి పడుకున్నాడు కిశోర్.




అతని మాటలకి ఆమె తల తిరిగిపో యింది. కనువిప్పు కలిగింది. ఇన్నాళ్ళూ తనెంత పొరపాటుగా ప్రవర్తించిందీ గుర్తొ చ్చేసరికి సిగ్గుగా అనిపించింది. నిజమే శృంగారమనేది చాలా పవిత్రమైన కార్య క్రమం. ఇకముందెప్పుడూ దాన్ని దుర్వి యోగం చెయ్యకూడదు అనుకుంది. ఆ నిర్ణయానికి వచ్చాకా ఆమెకి హాయిగా అని పించింది.

అప్పుడు... తేలికపడ్డ మనసుతో అతడి మీద చేయి వేసింది కాంచన.

★